


డి.వి.యస్. ప్రొడక్షన్స్ వారి

తిక్కశంకరయ్య

దర్శకత్వం: డి.యోగానంద్.. నిర్మాత: డి.వి.యస్. రాజు

G. V. V. P. Satyanarayana.

తిక్క శంకరయ్య

కథాసంగ్రహము

అసలు సిసలు తెలుగు కుటుంబం అది!

తాళ్ళగడ్డ రాఘవయ్య ఆయింటికి పేరుకుమాత్రం పెద్దే అయినా, అధికారం అంతా గయ్యాళిభార్య కాంతమ్మదే! కాంతమ్మ గయ్యాళితనం అంతా యింతా కాదు. సవతి కూతురు సుశీల ఇంటిల్లిపాదీ చాకిరీ చేసినా ఏదో నెపం నిత్యమూ కేకలు వేస్తుంటుంది. తన కూతురు రాణి అంటే మహాప్రాణం!

పట్నంనుంచి అందగాడైన మోహన్ రాణిని పెళ్లి చూపులు చూసేందుకు యిక్కడికొస్తాడు. అక్కడేవుంటూ అతి సామాన్యంగా వున్న సుశీలను చూసి మోహన్ మోజు పడతాడు. రాణి డాన్సులు, రాణి పాటలు మోహన్‌కు నచ్చవు సరిగదా, అతనికి వెగటు వేస్తుంది.

ఈలోగా అదే వూళ్ళోవున్న వడ్డీ వ్యాపారి లింగరాజు కన్ను ఈయింటిమీద పడింది- రాఘవయ్య తనకు యివ్వవలసిన బాకీని అణాపైసలతో సహా కక్కమంటాడు. లేదా పెద్ద కూతురు సుశీలను యిచ్చి పెళ్ళిచేయుమంటాడు. చిన్నతనం నుంచీ గారాబంగా పెంచుకుంటూ వచ్చిన ఆ తల్లిలేని పిల్లను యీ ముసలివానికి యివ్వటం రాఘవయ్యకు ఏమాత్రం యిష్టం వుండదు. సుశీల పీడ ఎలాగయినా విరగడ చేసుకోవాలనుకుంటున్న కాంతమ్మ, యీ పెళ్ళి జరగాలని పట్టుపడుతుంది.

పెళ్ళి ముహూర్తం సమయానికి సుశీల ఆ యింటిగడప దాటిపోతుంది. పెళ్ళి జరగకపోతే లింగరాజు మరీ దౌర్జన్యానికి వడిగడతాడనే భయంతో కాంతమ్మ సిద్ధాంతి కలిసి మాయోపాయంపన్ని ఆ యింట్లోవున్న మూగ పనిమనిషిని పెళ్ళిపీటలమీద కూర్చోబెట్టి ఆ పెళ్ళి జరిపిస్తారు.

దూరంనుంచి యిదిచూసిన మోహన్ నిర్ఘాంత పడిపోయి సుశీల పెళ్ళి లింగరాజుతో జరిగిందనే నమ్ముతాడు. అందువల్లనే తరువాత ఒక సందర్భంలో కనిపించిన సుశీలను కూడా హేళనచేస్తాడు.

ఈలోగా జరిగిన మోసం తెలుస్తుంది లింగరాజుకు- సుశీల లేదుగనుక, తనకు రాణి నిమ్మంటాడు ఆ వృద్ధుడు.

సుశీలను వెదికించాలనే ప్రయత్నం చేస్తుంది కాంతమ్మ- ఈపనిమీద పట్నంవెళ్ళిన కాంతమ్మ తమ్ముడు దేవయ్య మోహన్‌లాంటి కుర్రాణ్ణి తీసుకొస్తాడు. ఈ కుర్రాడు తన అల్లరిచేష్టలతో ఆయింట్లో అందరినీ అదిరించి బెదరిస్తున్నా, వీరంతామాత్రం అతనే మోహన్ అని మురిసిపోతుంటారు-

కాని ఎవరు యీ తిక్క-శంకరయ్య?

పారిపోయిన సుశీల ఏమయినట్లు?

ఈ యింట్లో ఆ పిచ్చివాడెవడు?

లింగరాజు తనపంతం నెగ్గించుకొంటాడా?

మోహన్ సుశీల ప్రేమగాథ ఎలా ముగుస్తుంది?

జవాబు 'వెండి తెరమీదనే!'

—0—



పాటలు

పాట 1. (సుశీల)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినది : పి. సుశీల

తొలికోడి కూసింది – తెల తెల వారింది
వెలుగులలో జగమంతా జలకా లాడింది॥తొలికోడి॥
దూరాల ఆకాశ తీరాల బంగారు హారాలు వేసెను కిరణాలు
ఈవేళ విరిసే భావాల మెరిసే శ్రీ వెంకటేశుని చరణాలు ॥తొలి॥

అనురాగవల్లి – ఆతీగతల్లి – అలరారె తనపూల పాపలతో
తొలిచూరులేగ తలవూపిరాగా – పులకించె గోమాత చేపులతో ॥తొలి॥

పాట 2. (రాణి)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినది : పి. సుశీల

ముచ్చట గొలిపే పెళ్ళిచూపులకు వచ్చావా ఓ దొరబాబూ !
వచ్చావా – మెచ్చావా – వలపుల పల్లకి తెచ్చావా ॥
నాముందట నీ వున్నావు – నీ చెంగట నేనున్నాను
అద్దంలో చూసుకుంటే ఇద్దర మొకలాగున్నాము
చలో జోడు కుదిరింది – బలే ఛాన్సు దొరికింది
ఓ డార్లింగ్ ! మై డార్లింగ్ ! వై డోన్ట్‌యూ డాన్స్ అండ్ సింగ్ ॥
నీవై పే నేనొస్తుంటే – ఆవై పే నువు చూస్తూంటే
చక్కని నీరూపం నాలో చక్కిలిగిలి చేస్తూవుంటే
టలాయించి పోతావా – అలా తేలిపోలేవా !
ఓ బల్మా ! ఓ సజనా ! మై తేరా నజరానా !



పాట ౩.

(మోహన్ - సుశీల యుగళగీతం)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినది : ఘంటసాల, పి. సుశీల

సుశీల : కోవెల ఎరుగని దేవుడు కలడని
అనుకొంటినా నేను ఏనాడు
కనుగొంటి - కనుగొంటి
ఈనాడు

మోహన్ : పలికే జాబిలి - ఇలపై కలదని
అనుకొంటినా నేను ఏనాడు
కనుగొంటి - కనుగొంటి ఈనాడు.

సుశీల : ఇన్నాళ్ళుగా - ఇన్నేళ్ళుగా - కన్నీట తపియించినాను
నీరాకతో - నీమాటతో - నిలువెల్ల పులకించినాను ॥కోవెల॥

మోహన్ : ఇన్నాళ్ళుగా - విరజాజిలా ఈ కోనలో దాగినావు
ఈ వేళలో నీవేలనో నాలోన విరబూసినావు ॥పలికే॥

పిచ్చి ఆసుపత్రి నాటకం

పాట 4. (లక్ష్మణుడు)

రచన : కొసరాజు   పాడినది: కె. ఎస్. రాఘవన్

తారకమంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని ఓరన్న
మీరిన కాలుని దూతల పాలిటి మృత్యువు యిది నమ్మకమున్న ॥తారక॥

పాట 5. (సీత)

రచన : కొసరాజు   పాడినది . డి. రఘురాం

బంగరు లేడిని కొనితెమ్మా - మరది లక్ష్మణా ! ఓ మరది లక్ష్మణా !
వన్నెవన్నెలా లేడిని - నా కన్నుల కింపగు లేడిని
వెండిపూలవలె చుక్కలు మెరయగ వింతగ గంతులు వేసేలేడిని ॥బంగ॥



పాట 6. (రాముడు)

రచన : కొసరాజు

పాడినది : మాధవపెద్ది సత్యం

తెచ్చియిచ్చెదన్ - నీకు తెచ్చి
యిచ్చెదన్
ముచ్చటైన పసిడి లేడిని తెచ్చి
యిచ్చెదన్

సంశయింతునా యింక జాగుసేతునా
పాతాళములో దూరిన వదిలిపెడుదునా ॥

పాట 7. (రావణుడు - సీత యుగళం)

రచన : కొసరాజు పాడినది : ఘంటసాల, సుశీల

రావణుడు : ఏమీ ఈ అద్భుతము-
ఈ కోమలి వయారమేమీ ఈ అద్భుతము
చారెడు చారెడు కన్నులు - అయ్యారే బారెడు నెరికురులు
ఈసుందరాంగి ఎదురుగనిల్చిన వాల్చూపులు వేయునుబంధాలు
॥ఏమీ॥

సీత : ఏమీ ఈ కావరము
కనుగానక ప్రేలెదవేమీ ఈ కావరము
మానుమీ అహంకారము - ఇక చాలు నీ చమత్కారము
ఈగీటుదాటి యిటువచ్చిన నీతల వ్రయ్యలౌను యిది
నిశ్చయము ॥ఏమీ॥

పద్యం 1. (రావణుడు)

రచన : కొసరాజు పాడినది : ఘంటసాల

హరుడువచ్చి నీకు అడ్డమై నిలిచిన
సురలువచ్చి నిన్ను చుట్టుకొన్న



హరియే బ్రోవుమనుచు
ఆశ్రయించిన ఓసి
అబల నిన్ను విడుతుననుటకల్ల!

పాట 8. (సీత)

రచన : కొసరాజు
పాడినది : డి. రఘురాం

ఏదీ గతి నాకు - కృష్ణా ! ఏదీ గతి నాకు

పద్యం 2. (దుర్యోధనుడు)

రచన : కొసరాజు　　పాడినది : ఘంటసాల

జూదములో సభాసదులు చూచి యిహీయన నిన్ను ఓడ్డి మ
ర్యాదను కోలుపోయి జడులై చరియింతు నీ పతుల్ - వృధా
వేదనబూని బేలవయి వెర్రిగ కారులు కూయమాని ఓ
పైదలి నీవు నా తొడలపై వసియించి సుఖింపు రమ్మికన్.

పద్యం 3. (భీముడు)

రచన : కొసరాజు　　పాడినది : మాధవపెద్ది సత్యం

చక్కని చుక్కను నాసతి
నక్కట అవమానపరచి అన్యాయముగా
ధిక్కృతి సేతు నీకున్
దిక్కెవ్వరొ కాచుకొమ్ము - తిక్క వదల్తున్.

పాట 9. (రాణి)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి　　పాడినది : పి. సుశీల

వగకాడ బిగువేలరా ! ఈ సొగసైన చిన్నదాని బిగికౌగిలి చేర ॥వగ॥
కన్నుసైగలు చేసి చేసి - నాకడ కొంగును కేలదూసి
ఎన్నొబాసలు చేసి ఏవో ఆశలు చూపి
వింతవింత గిలిగింతచేసి మరి అంతలోనె మాయమైతివేరా ॥వగ॥



అర్ధరాతిరి నిదురలేపి - చెక్క
టద్దమ్ముపై చేయిమోపి
నవ్వులు విరబోసి - పువ్వు
బాణము వేసి
హొంచి హొంచి కవ్వించి బేల
నుడికించనేల చెంతజేర
రారా ! ॥వగ॥

పాట 10. (శంకరయ్య - రాణి యుగళగీతం)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినది : ఘంటసాల, పి, సుశీల

శంకరయ్య : ఐసరబజ్జా పిల్లమ్మా - అరెరే అరెరే బుల్లెమ్మా !
రాణి : ఓ.........ఓ.........ఓ.........య్యా !
అదిరబన్నా ఓరాజా ! హాయిరే హాయిరే నారాజా
ఓ.........ఓ.........ఓ.........య్యా !
శంకరయ్య : హుప్....గిడ్ గిడ్ గిడ్ గిడ్ పిట్టా తుర్ !....
చిటారుకొమ్మన మిఠాయిపొట్లం చేతి కందింది
నా అరిచేతి కందింది
హాయ్ - హాయ్ - హాయ్ - హాయ్ - బుల్లెమ్మా !
రాణి : కులాస పాటల చలాకి తుమ్మెద గూటికి చేరింది
గులాబి గూటికి చేరింది
శంకరయ్య, నేనే - నేనే తుమ్మెదను
రాణి : నీకె మనసే చిమ్మెదను
వేగుచుక్క నేనైతే - వెలగపండు నీవైతే
శంకరయ్య : కాళ్ళగజ్జ నేనైతే - కంకాళమ్మ నీవైతే
హే కంకాళమ్మా !
రాణి : పిల్ల పేరు మల్లెమొగ్గ కానే అవుతుంది
శంకరయ్య : నాపేరు జమీందారు కాకేమవుతుంది
కిరు కిరు తలుపులు - కిరాయి తలుపులు
రాణి : తలుపులు కావు - తొలి తొలి వలపులు

శంకరయ్య : వలపంటే నా గుండెల్లో కలుక్కు—కలుక్కు—కలుక్కు
రాణి : వలపంటే నా గుండెల్లో తళుక్కు—తళుక్కు—తళుక్కు

పాట 11. (శంకరయ్య — రాణి యుగళగీతం)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినది : ఘంటసాల, పి. సుశీల

శంకరయ్య : యేస్ వాడితస్సాగొయ్యా — ఎల్లకే ఓ పిల్లదానా!
నీసంగతి నాకు తెలుసు — నాసంగతి నీకు తెలుసు ॥యేస్॥
గోపాలకృష్ణుడను — గోవుల గాయబోను
చెట్టెక్కి చూసేను — చీరలెత్తుకపోను
మస్తుగ ముస్తాబై వస్తే చూస్తుంటాను ॥యేస్॥
రాణి : గోపాలకృష్ణుడవు — కోలాట మాడెదవు
రూపాన చంద్రుడవు — నాపాలి ఇంద్రుడవు
నువ్వు రమ్మంటె మనసు జువ్వు జువ్వుమంటుంది
ఒలె ఒలె కిష్టయ్యా వుండమంటా వేమయ్యా!
నీచెణుకులు నాకుతెలుసు—నాచెణుకులు నీకుతెలుసు॥యేస్॥



తారాగణం

పద్మశ్రీ యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య
రేలంగి, పద్మనాభం, నాగభూషణం, రాజనాల, రాజబాబు,
రామలింగయ్య, బాలకృష్ణ, శివరామకృష్ణయ్య, రావి
కొండలరావు, కృష్ణకుమారి, జయలలిత,
సూర్యకాంతం, హేమలత.

టెక్నీషియన్లు

మాటలు	:	డి. వి. నరసరాజు
పాటలు	:	డాక్టర్ సి. నారాయణరెడ్డి, కొసరాజు
సంగీతం	:	టి. వి. రాజు
ఛాయ	:	జి. కె. రాము
కూర్పు	:	జి. డి. జోషి
కళ	:	తోట
నృత్యం	:	వెంపటి, చిన్ని, సంపత్, జెమిని రాజు
స్టంటు	:	స్వామినాధన్
స్టిల్సు	:	రూప
పబ్లిసిటి	:	స్టూడియో కేతా
ప్రెస్ పబ్లిసిటి	:	విజయా పబ్లిసిటీస్
దుస్తులు	:	జెమిని టి. యన్. రామ్మూర్తి
దర్శకత్వం	:	డి. యోగానంద్
నిర్మాత	:	డి. వి. యస్. రాజు
స్టూడియో	:	వాహిని, ప్రసాద్
డిస్ట్రిబ్యూటర్సు	:	ఆంధ్ర, సీడెడ్ : విజయ
		నైజాం : ఉషా
		మైసూరు : సదరన్ మూవీస్

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-3. ఫోన్ : 7064